https://trinetnews.com/

# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

తాజా తెలుగు వార్తలు

ప్రతి 3 గంటలకు

98497 67747 | 9494184136

7 AM TO 10 AM

సంపుటి: 01 / సంచిక:31 / పేజీలు :02 / వేల:2/రూ / ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు / బుధవారం, సెప్టెంబర్ 16,2026



# చరిత్రలో తొలిసారి..

మక్కా నగరానికి

# హై అలర్ట్ జారీ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు15

దుబాయ్: సౌదీ అరేబియాలోని పలు పట్టణాలకు హై అలర్ట్ చేశారు. వైమానిక దాడులు జరిగే అవకాశం ఉన్నట్లు తన హెచ్చరికల్లో సౌదీ సివిల్ డిఫెన్స్ పేర్కొన్నది.

పశ్చిమ తీరంలో ఉన్న నగరాలకు ఆ హెచ్చరిక జారీ చేశారు. ముస్లింల పవిత్ర నగరం మక్కాకు కూడా హై అలర్ట్ జారీ చేశారు. జెడ్డా, టైఫ్ ప్రభుత్వాలు కూడా హై అలర్ట్ జారీ చేసి, ఆ తర్వాత హెచ్చరికలను ఎత్తివేశారు. మక్కా నగరానికి వైమానిక దాడి హెచ్చరికలు చేయడం చరిత్రలో ఇదే మొదటిసారి.ఇటీవల ఇరానీ మద్దతుతో హౌతీలు పదేపదే సౌదీని టార్గెట్ చేస్తున్న నేపథ్యంలో ఆ హెచ్చరికలు జారీ చేశారు. మదీనాలో ఉన్న ప్రిన్స్ మొహమ్మద్ బిన్ అబ్దుల్లిజ్ ఇంటర్నేషనల్ విమానాశ్రయానికి సర్వీసులను బంద్ చేశారు. యెమెన్ నుంచి హౌతీ మిలిటెంట్లు బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేయడం వల్ల సౌదీలో 13 మంది గాయపడ్డారు. ఏదైనా ఎమర్జెన్సీ ఉంటే 911కి ఫోన్ చేయాలని సౌదీ సివిల్ డిఫెన్స్ డైరెక్టరేట్ తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నది.మొత్తం ఆరు ప్రదేశాల్లో స్వల్ప సమయం పాటు ఎయిర్ రెయిడ్ అలర్ట్‌లు జారీ చేసినట్లు సౌదీ రక్షణ శాఖ చెప్పింది. ఈ మధ్య కాలంలో హౌతీలు చేసిన దాడిలో సౌదీ అరేబియాలోని పలు ఆయిల్ కేంద్రాలు అంటుకున్నాయి. ఆ దాడుల్లో 73 మంది గాయపడ్డారు. యెమెన్‌లోని సౌదీ మద్దతు దళాలను కూడా హౌతీలు టార్గెట్ చేస్తున్నారు. సోమవారం జరిగిన దాడిలో 8 మంది సైనికులు మృతిచెందారు. ఎర్ర సముద్రంలోని నౌకలను కూడా హౌతీలు టార్గెట్ చేస్తున్నారు.

# నేనే రాజు.. నేనే మంత్రి!

## శాసనసభ వేదికగా పొంగులేటి వీరంగం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16 :

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల శాసనసభను వేదికగా చేసుకొని తన ఇమేజ్‌ను పెంచుకొనే ప్రయత్నం చేశారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. రెవెన్యూశాఖపై గత శనివారం జరిగిన స్వల్పకాలిక చర్చకు మంత్రి సుదీర్ఘ సమాధానం ఇచ్చారు. దాదాపు నాలుగు గంటలు ప్రసంగించిన మంత్రి తన శాఖకు సంబంధించిన అంశాలపై వివరణ ఇవ్వడంతోపాటు తన రాజకీయ ప్రాధాన్యాన్ని, తన పాత్రను, తన వ్యక్తిగత త్యాగాన్ని పదేపదే వివరించేందుకు ప్రయత్నించారు. ఆయన ప్రయోగించిన పదజాలం, మితిమీరిన ఆత్మస్తుతి, స్వోత్కర్ష, తోటి నాయకత్వానికి పంపిన పరోక్ష సంకేతాల వెనుక తన ప్రాధాన్యాన్ని పెంచుకొనేందుకు, కాంగ్రెస్ పార్టీలో తన స్థానమేమిటో చాటిచెప్పడానికి చేసిన ప్రయత్నం గా కనిపించిందని అంటున్నారు.ప్రభుత్వ నిర్ణయాలు తెలుసుకోండి

### ప్రభుత్వం కంటే 'తానే' ఎకువగా ..

పొంగులేటి ప్రసంగంలో 'ప్రభుత్వం' అనే సమష్టి కంటే 'నేను' అనే వ్యక్తిగత స్వరం ఎకువగా వినిపించిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో తన పాత్రను తానే ప్రస్తావించుకోవడం, తాను ప్రజల కోసం త్యాగాలు చేస్తున్నానంటూ వివరించుకోవడం, ఒక రూపాయి జీతం తీసుకుంటున్నానని పదేపదే చెప్పుకోవడం వంటివన్నీ ప్రతిపక్షానికి ఇచ్చిన కౌంటర్ కాదని, తన రాజకీయ ఇమేజ్‌ను బలోపేతం చేసుకునే ప్రయత్నంగా కనిపిస్తున్నదని విశ్లేషకులు అంటున్నారు. సాధారణంగా ఏ ప్రజాస్వామ్య ప్రభుత్వంలోనైనా కీలక విధానాలపై మంత్రి మాట్లాడేటప్పుడు ముఖ్యమంత్రిని ముందుకు తెచ్చి, ప్రభుత్వ ఘనతను, సీఎం మార్గదర్శకత్వాన్ని, క్యాబినెట్ సమష్టి కృషిని ప్రస్తావించడం సంప్రదాయం. కానీ, పొంగులేటి ప్రసంగంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావన నామమాత్రంగా కూడా లేకపోవడం నివ్వెరపరిచిందని అంటున్నారు. ఒకటిరెండు చోట్ల మొకుబడిగా గౌరవ ముఖ్యమంత్రి అన్న పదం పలికారు తప్ప, రేవంత్ పేరును నేరుగా ఉచ్చరించడానికి ఆయన సంకోచించారని చెప్తున్నారు. ప్రతి నిర్ణయం వెనుక తన పాత్రే కీలకం అన్నట్టుగా ఆయన వ్యవహరించిన తీరు సహచర మంత్రులకే తీవ్ర విస్మయం కలిగించింది.స్థానిక వార్తలు

### హెచ్చరిక ఎవరికి?

తన ప్రసంగంలో పొంగులేటి వాడిన రూపకాలు అత్యంత వ్యూహాత్మకంగా, అంతర్గత ప్రత్యర్థులను ఉద్దేశించినట్టుగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది 'పాలు పొంగితే..!

## నిర్మాణాత్మక విమర్శలు

### న్యాయ వ్యవస్థకు అవసరం: సీజేఐ

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16



పరీక్షలకు అతీతమని తప్పించుకొంటూ న్యాయ వ్యవస్థ ప్రజా విశ్వాసాన్ని పొందలేదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. బాధ్యతాయుత సంస్థగా మెలగడానికి న్యాయవ్యవస్థకు నిజాయతీతో కూడిన నిర్మాణాత్మక విమర్శలు అవసరమేనని అభిప్రాయ పడ్డారు. సోమవారం ఇక్కడ ఆయన ఆరో రామ్ జఠ్మలానీ స్మారక ఉపన్యాసాన్ని ఇచ్చారు. పరీక్షలకు, ప్రశ్నలకు, అవసరమైతే విమర్శలకు కూడా కోర్టులు సిద్ధంగా ఉండాలని అన్నారు. 'ప్రజా విశ్వాసం', 'ప్రజల ఆమోదం'...ఈ రెండింటి మధ్య ఎంతో తేడా ఉందని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ప్రజలకు నచ్చిన విధంగా తీర్పులు ఇవ్వడం ద్వారాగానీ, పాపులారిటీ ద్వారాగానీ న్యాయ వ్యవస్థకు చట్టబద్ధత రాదని చెప్పారు. దీనిని 'ప్రజల ఆమోదం' అని అనుకున్నా, అది ప్రజా విశ్వాసం కిందికి రాదని తెలిపారు. కేసులు ఓడిపోయిన వ్యక్తులు కూడా న్యాయ ప్రక్రియ నిజాయతీగా జరిగిందని నమ్మినప్పుడే ప్రజా విశ్వాసాన్ని పొందుతుందని తెలిపారు.

అమెరికా నుంచి ఇజ్రాయెల్‌కు

# ఆయుధ ప్యాకేజీ..

## 40 వేల భారీ బాంబుల సరఫరా..



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16

ఇజ్రాయెల్‌కు మరో భారీ ఆయుధ ప్యాకేజీని అందించేందుకు అమెరికా సిద్ధమవుతున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువరించింది. సుమారు 2.8 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.26 వేల కోట్లు) విలువైన ఈ ఆయుధ ఒప్పందంలో 40,000 భారీ బాంబులు ఉండనున్నట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఈ ఆయుధ విక్రయానికి సంబంధించిన ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నట్లు వార్తలు వచ్చాయి .ప్రతిపాదిత ప్యాకేజీలో ఒక్కోటి టన్ను బరువుండే 20,000 ఎంకే-84 బాంబులు, 20,000 బీఎల్‌యూ-117 బాంబులు, 20,000 ఐ-2000 పెనిట్రేటర్ వార్‌హెడ్లు ఉన్నట్లు 'వాషింగ్టన్ పోస్ట్' పేర్కొంది. ఎంకే-84 వంటి అత్యంత శక్తివంతమైన బాంబులు భూగర్భ లక్ష్యాలను ఛేదించేందుకు ఉపయోగపడతాయి. మిగిలినవి భూమి ఉపరితలంపై అత్యధిక విస్తీర్ణంలో పేలుడు ప్రభావాన్ని కలిగించేందుకు ఉపయోగపడతాయి .ఈ ఒప్పందంలో ఎక్కువ భాగం ఫారిన్ మిలిటరీ ఫైనాన్సింగ్ విధానం ద్వారా నిధులు సమకూరనున్నట్లు వార్తా సంస్థలు తెలిపాయి. అంటే అమెరికా ప్రభుత్వం అందించే నిధులతో అమెరికా నుంచి ఇజ్రాయెల్ ఆయుధాలను కొనుగోలు చేస్తుంది. అంటే అమెరికా పన్ను చెల్లింపుదారుల నిధులతోనే ఈ కొనుగోలు జరుగుతోంది. ఈ ప్రతిపాదిత ఒప్పందం గురించి అమెరికా కాంగ్రెస్‌లోని సంబంధిత కమిటీలకు అనధికారికంగా సమాచారం అందినట్లు 'రాయిటర్స్' తెలిపింది గాజాలో పౌరుల ప్రాణనష్టంపై ఆందోళనల నేపథ్యంలో 2024లో అప్పటి అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వం భారీ బాంబుల రవాణాను నిలిపివేసింది అయితే ట్రంప్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఆంక్షలను తొలగించారు. కాగా, తాజా ఒప్పందం తుది ఆమోదం, ఆయుధాల పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.



తెలంగాణకు

# భారీ వర్ష సూచన..

## 19 నుంచి మూడు రోజుల వానలు

- ముటుగు, భద్రాద్రి, ఖమ్మం జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ
- అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- రాష్ట్రంలో కొనసాగుతున్న 19 శాతం వర్షపాత లోటు
- హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాల అంచనా

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16

రాష్ట్రంలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సెప్టెంబరు 19 నుంచి మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ముఖ్యంగా ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసినట్లు ప్రకటించింది.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, సెప్టెంబరు 17 నుంచి 22 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. ముఖ్యంగా 19, 20 తేదీల్లో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో 64.5 మి.మీ. నుంచి 115.5 మి.మీ. వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఈ సమయంలో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీస్తాయని అధికారులు తెలిపారు.భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్.. జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్షించి, సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల పరిధిలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మూసీ నదిలోకి నీటిని విడుదల చేయాల్సి వస్తే, లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా హెచ్చరించి, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని స్పష్టం చేశారు.ఈ వర్షాలు రాష్ట్రంలో నెలకొన్న వర్షపాత లోటును కొంతమేర తగ్గించవచ్చని భావిస్తున్నారు. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో సాధారణం కంటే 19 శాతం వర్షపాత లోటు నమోదైంది. సెప్టెంబరు నెలలోనే ఇప్పటివరకు 28 శాతం లోటు ఉంది. ఇక హైదరాబాద్ నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు మాత్రమే కురుస్తాయని, పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# పానీపూరీలతో 13 అడుగుల గణేశుడు

## పుణెలో 'చాట్' దుకాణం ముందు ఏర్పాటు



పుణె,త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16

ప్రతి సంవత్సరం గణేశ్ ఉత్సవాల సందర్భంగా భక్తులు రకరకాల వస్తువులు, తినే పదార్థాలతో విగ్రహాలను ఏర్పాటుచేస్తుంటారు. ఈ ఏడాది పుణెలో 'చాట్' దుకాణం నిర్వాహకులు 21,000 వేల పానీపూరీలతో ఏర్పాటుచేసిన 13 అడుగుల గణేశ్ విగ్రహం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నగరంలోని ఎఫ్‌సీ రోడ్‌లోని 'గణేశ్ భేల్' నిర్వాహకులు ఏర్పాటుచేయగా, విగ్రహం తయారీ కోసం రూపేశ్, దినేశ్ అనే ఇద్దరు కళాకారులు రెండు నెలలపాటు శ్రమించారట.ఇలాంటి వినూత్నమైన విగ్రహాలు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో అనేకం వెలిసినప్పటకీ, 'పానీపూరీ'లతో చేసిన విగ్రహం అందరి దృష్టిని ఆకర్షించింది. పర్యావరణ హితమైన ఈ విగ్రహాన్ని వేడుకలు ముగిసిన తర్వాత నీటిలో నిమజ్జనం చేయడానికి బదులు, సేంద్రీయ ఎరువు తయారీకి ఉపయోగిస్తారట.

# నగరంలోకి దూరప్రాంత బస్సులకు 'నో' ఎంట్రీ..

## హైదరాబాద్ శివార్లలో 4 టెర్మినళ్లు!

హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రభుత్వ ప్రణాళిక

నగరం నాలుగు దిక్కులా భారీ బస్ టెర్మినళ్ల ఏర్పాటు

శివార్లకే పరిమితం కానున్న దూరప్రాంత, ప్రైవేట్ బస్సులు

టెర్మినళ్ల నుంచి మెట్రో, ఎంఎంటీఎస్‌తో లాస్ట్ మైల్ కనెక్టివిటీ

రవాణా వ్యవస్థ బలోపేతానికి 2,200 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీ, కాలుష్యాన్ని తగ్గించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఓ బృహత్ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. నగరంలోకి ప్రవేశించే దూరప్రాంత బస్సులను శివార్లకే పరిమితం చేసేలా నాలుగు దిక్కులా భారీ బస్ టెర్మినళ్లను నిర్మించాలని నిర్ణయించినట్టు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ నిర్ణయంతో నగర ప్రజా రవాణా వ్యవస్థలో సమూల మార్పులు రానున్నాయి.మంత్రి తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారం, శంషాబాద్, ఎల్బీ నగర్, ఘట్‌కేసర్‌లలో ఆధునిక టెర్మినళ్లను ఏర్పాటు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులు, అలాగే ఇతర జిల్లాల నుంచి వచ్చే సర్వీసులు ఇకపై నగరంలోకి ప్రవేశించకుండా ఈ టెర్మినళ్ల వద్దే తమ ప్రయాణాన్ని ముగిస్తాయి. అక్కడి నుంచి ప్రయాణికులను నగరంలోని వివిధ ప్రాంతాలకు చేరవేసేందుకు పటిష్టమైన 'లాస్ట్-మైల్ కనెక్టివిటీ' ఏర్పాటు చేస్తారు.ఈ టెర్మినళ్ల నుంచి ప్రయాణికులు ఇబ్బంది పడకుండా వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు టీజీఎస్ఆర్టీసీ సిటీ బస్సులు, మెట్రో రైలు, ఎంఎంటీఎస్ సేవలను అనుసంధానించనున్నట్టు మంత్రి వివరించారు. ప్రభుత్వ బస్సులతో పాటు ప్రైవేట్ బస్సులను కూడా ఈ కొత్త నిబంధనల పరిధిలోకి తీసుకురానున్నారు. నిర్దేశిత టెర్మినళ్ల నుంచే అవి కూడా నడపాల్సి ఉంటుంది. టెర్మినళ్లను వినియోగించుకున్నందుకు ప్రైవేట్ ఆపరేటర్ల నుంచి రుసుము వసూలు చేసే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది.ఈ టెర్మినళ్ల నిర్మాణానికి అవసరమైన భూమిని కూడా గుర్తించామని, గాజులరామారంలో 100 ఎకరాలు, శంషాబాద్ వద్ద 150 ఎకరాల స్థలాన్ని పరిశీలిస్తున్నామని పొన్నం తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు 2,200 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కూడా ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి చెప్పారు. ఈ టెర్మినల్ ఆధారిత వ్యవస్థతో నగరంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




# నేనే రాజు.. నేనే మంత్రి!

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16

ఆ పొంగు చల్లారడానికి నీళ్లు చల్లొచ్చు.. కానీ కృష్ణా, గోదావరి నదులు పొంగితే ఆ వరద ఉధృతిని ఎవరూ తట్టుకోలేరు. ఆ ప్రవాహంలో మీరే కాదు.. మీ పార్టీ కూడా నామరూపాలు లేకుండా పోతుంది' అంటూ చేసిన వ్యాఖ్యలో ఓ సంకేతం బయటపడింద ని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. తన పేరును ఉద్దేశించి ప్రత్యర్థులు చేస్తున్న 'పొంగులేటి.. పొంగు' వ్యాఖ్యలకు ఆయన ఈ విధంగా హెచ్చరించినట్టు అభిప్రాయ పడు తున్నారు. ఖమ్మం జిల్లా రాజకీయాల నుంచి గాంధీభవన్, సచివాలయం వరకు తన ప్రాబల్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు, తనకు వ్యతిరేకంగా చక్రం తిప్పుతున్న నేతలకు ఆయన నేరుగా సవాలు విసిరారనే చర్చ జరుగుతున్నది. తన జోలికి వస్తే ఆ రాజకీయ ప్రవాహానికి ఎదురునిలువడం ఎవరి వల్లా కాదన్న తీవ్ర హెచ్చరిక నదుల గురించి ప్రస్తావించడం ద్వారా చేశారని, ఒక మంత్రి తన శాఖను సమర్థించుకోవడం నుంచి, తన 'పొంగు'ను ప్రత్యర్థి పార్టీని ముంచెత్తే వరదగా అభివర్ణించే స్థాయికి వెళ్లడం వెనుక రాజకీయ ఆత్మవిశ్వాసం మాత్రమే ఉందా? లేక భవిష్య త్ రాజకీయ స్థానంపై ఒక సంకేతం ఉందా? అనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో మొదలైనది.

### సెల్ఫ్ అప్రైజల్‌కు పరాకాష్ట

గత ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రా వడానికి తానే ప్రధాన కారణమన్నట్టు పొంగులేటి చేసిన వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసహనాన్ని రేకెత్తించాయి. ఉమ్మడి ఖమ్మంతోపాటు పొరుగు జిల్లాల్లో పార్టీ ఏకపక్ష విజయానికి తా నే మూలకారణమని క్రెడిట్ అంతా తన ఖా తాలోనే వేసుకొనే ప్ర యత్నం చేశారని పరిశీలకు లు చెప్తున్నారు.

### నేడు సీఎం నష్టనివారణ!

రెవెన్యూ, 22ఏపై చర్చ ముగిసిన వెంటనే అసెం బ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడతాయని అంతా భావించారు. కానీ 16కి వాయిదా వే స్తున్నట్టు ప్రకటించడం చర్చకు దారితీసింది. దీని వెనుక సీఎం వ్యూహం స్పష్టంగా కనిపిస్తున్నదంటున్నారు. పొంగులేటి తీరుతో జరిగిన నష్టాన్ని పూడ్చుకోవడానికి, 22ఏ అంశం పై తానే స్వయంగా రంగంలోకి దిగి సమాధానం చెప్పాలని సీఎం నిర్ణయించుకున్నట్టు సమాచారం. ఇది పొంగులేటి దూకుడుకు కళ్లెం వేసే సంకేతమేనని చర్చ సాగుతున్నది.

# సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

## 40 ఎకరాల భూమి వివాదంపై పిటిషన్ డిస్మిస్



హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16

సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని సుమారు 40 ఎకరాల భూమి వివాదానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రాథమిక దశలోనే డిస్మిస్ చేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించడంలో జరిగిన 219 రోజుల జాప్యంపై జస్టిస్ దీపాంకుర్‌దత్తా, జస్టిస్ షీల్‌నాగు ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. ఈ జాప్యానికి ప్రభుత్వం ఇచ్చిన కారణాలను 'కుంటి సాకులు'గా పేరొంటూ అంగీకరించలేమని స్పష్టంచేసింది. దీంతో ఈ భూమి వివాదంలో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. లోతుకుంట గ్రామంలోని సర్వే నంబర్లు 1, 2లోని 40 ఎకరాలు తమ పట్టా భూమి అని శాంతశ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వాదిస్తున్నది. 1955లో నమోదైన విక్రయ పత్రంతోపాటు రెవెన్యూ రికార్డులను ఇందుకు ఆధారంగా చూపుతున్నది. కాగా ఈ భూమి 119.34 ఎకరాల విస్తీర్ణం కలిగిన జీఎల్ఆర్ సర్వే నంబర్ 243లో భాగమని, అది ప్రభుత్వ భూమి అని రాష్ట్రం పేరొంటున్నది. ప్రభుత్వ వాదనను సిటీ సివిల్ కోర్టు 2022 ఏప్రిల్ 19న తిరసరించగా, ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ 2025 అక్టోబర్ 7న కొట్టివేసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు తీర్పు అనంతరం ఎస్-ఎల్‌పీ దాఖలులో 219 రోజుల జాప్యం జరిగిన అంశాన్ని ధర్మాసనం ప్రత్యేకంగా ప్రస్తావించింది. 40 ఎకరాల విలువైన భూమికి సంబంధించిన వ్యవహారంలో నిర్ణయం తీసుకోవడానికి ఇంత సమయం ఎందుకు పట్టిందని నిలదీసింది.వార్తాపత్రిక చందాసంబంధిత అధికారులు వెంటనే న్యాయ సలహా తీసుకుని తదుపరి చర్యలు ప్రారంభించాల్సిందని పేరొంది. కొంతమంది అధికారుల తప్పిదాల కారణంగా ప్రభుత్వం నష్టపోవాలని తాము కోరుకోవడం లేదని, అయితే నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టంచేసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదంలో 1987 నుంచి ఇప్పటివరకు చాలా కాలం గడిచిపోయిందని, ఈ వ్యవధిలో పరిస్థితులు మారిపోయాయని ధర్మాసనం పేరొంది. ప్రభుత్వ న్యాయవాది అధికారులపై వ్యక్తిగతంగా విచారణ జరిపి చర్యలు తీసుకునే అంశాన్ని ప్రస్తావించగా, రాజ్యాంగబద్ధమైన అధికారిపై తాను చర్యలు తీసుకోలేనని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆలస్యానికి ఇచ్చిన వివరణను అంగీకరించకుండా, ప్రభుత్వ ప్రత్యేక అనుమతి పిటిషన్‌ను ప్రాథమిక దశలోనే డిస్మిస్ చేసింది.

# ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీహరికి డీఆర్‌డీవోలో కీలక పదవి




హైదరాబాద్‌లోని డీఆర్‌డీవో ఆర్‌సీఐ డైరెక్టర్‌గా డాక్టర్ పి. శ్రీహరి

బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ ప్రోగ్రామ్‌లో కీలక పాత్ర పోషించిన శ్రీహరి

యాంటీ శాటిలైట్ 'మిషన్ శక్తి' బృందంలో సభ్యుడిగా అనుభవం

భారత వాయుసేన కోసం ఎంఆర్‌శామ్ క్షిపణి ప్రాజెక్టుకు నేతృత్వం

'సైంటిస్ట్ ఆఫ్ ది ఇయర్'తో పాటు పలు అవార్డులు అందుకున్న శ్రీహరి

త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16

రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో)కు చెందిన ప్రతిష్ఠాత్మక ప్రయోగశాల 'రీసెర్చ్ సెంటర్ ఇమారత్' (ఆర్‌సీఐ) నూతన డైరెక్టర్‌గా ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ పి. శ్రీహరి బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని ఈ ప్రఖ్యాత సంస్థలో మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. క్షిపణి వ్యవస్థలు, ఏవియానిక్స్ రంగాల్లో ఆర్‌సీఐ దేశంలోనే అత్యంత కీలకమైన పరిశోధనా కేంద్రంగా గుర్తింపు పొందింది.1992లో డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన డాక్టర్ శ్రీహరి, మూడు దశాబ్దాలకు పైగా సంస్థలో వివిధ ఉన్నత స్థాయి బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుత నియామకానికి ముందు ఆయన భారత బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ (బీఎండీ) కార్యక్రమానికి ప్రోగ్రామ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. దేశ క్షిపణి రక్షణ వ్యవస్థలో భాగంగా ఇంటర్‌సెప్టార్ క్షిపణుల కోసం 'డైవర్ట్ అండ్ ఆటిట్యూడ్ కంట్రోల్ సిస్టమ్' అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారు.2019లో భారత్ అంతరిక్షంలోని ఉపగ్రహాన్ని విజయవంతంగా కూల్చివేసి చరిత్ర సృష్టించిన 'మిషన్ శక్తి' (యాంటీ శాటిలైట్ టెస్ట్) కోర్ టీమ్‌లో శ్రీహరి కీలక సభ్యుడిగా ఉన్నారు. అలాగే, భారత వాయుసేన కోసం ఇజ్రాయెల్‌తో కలిసి సంయుక్తంగా చేపట్టిన ఎంఆర్‌శామ్ క్షిపణి ప్రాజెక్టుకు డైరెక్టర్‌గా కూడా ఆయన సేవలందించారు.నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి బీటెక్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పూర్తి చేసిన డాక్టర్ శ్రీహరి.. రక్షణ రంగంలో చేసిన విశేష కృషికి గాను 'అగ్ని అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్', 'సైంటిస్ట్ ఆఫ్ ది ఇయర్' వంటి పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకున్నారు.

# 2028లో బీఆర్ఎస్‌దే ప్రభంజనం..

## 85 సీట్లు వచ్చే ఛాన్స్!..- జిల్లాలవారీగా ఫలితాలు విడుదల చేసిన అర్విత్ శుక్లా

హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు16 :



రాష్ట్రంలో 2028లో జరిగే అసెంబ్లీలో ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించనున్నదా? తెలంగాణ సాధకుడు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి పీఠం అధిరోహించ బోతున్నారా? రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాలకు గాను కనీసం 65 సీట్లు, గరిష్ఠంగా 85 సీట్లు వరకు రానున్నాయా? హామీల అమలు విఫలమై, అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీ చతికిలపడనున్నదా? 2023 ఎన్నికలతో పోలిస్తే బీజేపీ, ఏఐఎంఐఎం సీట్లు తగ్గుతాయా? అంటే ప్రజలు అవుననే అంటున్నారు. ఈ మేరకు వివిధ సంస్థలు, మీడియా ప్రతినిధుల నిర్వహిస్తున్న ఒపీనియన్ పోల్స్‌లో తమ అభిప్రాయాలను ప్రజలు కుండబద్ధలు కొట్టినట్టు తెలియజేస్తున్నారు. గతంలో కొన్ని సంస్థలు నిర్వహించిన సర్వేల్లోనూ తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టంచేశాయి. తాజా యూపీకి చెందిన యూట్యూబర్, ప్రముఖ జర్నలిస్ట్ అర్విత్ శుక్లా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుంది? ఎవరు అధికారంలోకి వస్తారు? గతంలో పోల్చితే ఆయా పార్టీలకు సీట్లు తగ్గుతున్నాయా? పెరుగుతున్నాయా? వంటి అంశాలతో కూడిన సర్వే చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలోనూ నిర్వహించిన ఒపీనియన్ పోల్స్‌లో బీఆర్ఎస్‌కు బంపర్ మెజారిటీ సాధించబోతున్నట్టు పబ్లిక్ పల్స్ ద్వారా తేటతెల్లమైంది. +వశీస్త్రతీఖజూష్త్రఅష =వటవతీవఅెవ

### ఉత్తర తెలంగాణలో గులాబీ జోరు

సర్వే అంచనాల్లో బీఆర్ఎస్‌కు ఉత్తర తెలంగాణలో గణనీయమైన ఆధిక్యం కనిపిస్తున్నది. రాజన్న సిరిసిల్ల, మెదక్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, సిద్దిపేట, నిజామాబాద్, నిర్మల్ వంటి జిల్లాల్లో కారు పార్టీకి మెజారిటీ స్థానాలు దకుతాయని అంచనా వేశారు. ఉత్తర తెలంగాణలో గులాబీ పార్టీ మరింత పట్టుబిగిస్తున్నదనే సంకేతాలను తాజా సర్వే గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. ఖమ్మం, నల్లగొండ, భువనగిరి, పెద్దపల్లి తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు కాస్త ఊరట కలిగించే ఫలితాలు వస్తాయని అంచనా. 2023 ఎన్నికలతో పోల్చితే దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ ఆధిపత్యం తగ్గుతున్నదని ఈ ఒపీనియన్ పోల్స్‌ను బట్టి తెలుస్తున్నది. సర్వే ప్రకారం కాంగ్రెస్ 42 స్థానాలకే పరిమితం కావచ్చని, ప్రజా వ్యతిరేకత మరింత పెరిగితే సీట్లు ఇంకా తగ్గే అవకాశం కూడా ఉన్నట్టు అంచనా వేశారు.

### గ్రేటర్ హైదరాబాద్‌పై గులాబీ పట్టు

గ్రేటర్ హైదరాబాద్‌లో కారు పార్టీ తన పట్టు మరింత బిగిస్తున్నట్టు ఒపీనియన్ పోల్స్‌లో వెల్లడైంది. గులాబీ పార్టీ పాత స్థానాలతో కొత్త సీట్లు దక్కించుకొనే అవకాశం ఉన్నట్టు సర్వేలో తెలిసింది. అదే సమయంలో బీజేపీ, ఏఐఎంఐఎం పార్టీలు ప్రస్తుతం సాధించిన సీట్లను 2028 ఎన్నికల్లో కోల్పోతాయని సర్వే ఫలితాలు ప్రకటించాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మొత్తం 15 సీట్లకుగాను బీఆర్ఎస్ 6, కాంగ్రెస్ 3, ఎంఐఎం 6 స్థానాలు గెలుచుకొనే అవకాశం ఉన్నట్టు సర్వే అంచనాలు తెలిపాయి. ముఖ్యంగా ఎంఐఎం గత ఎన్నికల్లో సాధించిన ఏడు స్థానాల నుంచి ఆరుకు తగ్గవచ్చని ఈ అంచనా సూచిస్తున్నది. సొంత ప్రాంతంలోనే సింగిల్ డిజిట్‌కు పరిమవుతున్న ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ.. ఇతర రాష్ట్రాల్లోనూ పాగా వేయాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. హైదరాబాద్ మినహా ఇతర ప్రాంతాల్లో ఆ పార్టీ ప్రభావం పరిమితంగానే ఉంటుందని సర్వే గణాంకాలను బట్టి తెలుస్తున్నది.

### మరింత వాడిపోనున్న కమలం

రాష్ట్రంలో కమలం పార్టీ ప్రభావం మరింత తగ్గనున్నట్టు సర్వే గణాంకాలు స్పష్టంచేశాయి. ప్రస్తుతం అసెంబ్లీలో బీజేపీకి ఎనిమిది మంది సభ్యులు ఉండగా, వచ్చే ఎన్నికల్లో వారి సంఖ్య ఆరుకే పరిమితం అవుతుందని ఒపీయన్ పోల్స్‌లో తేలింది. కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, మలాజిగిరి వంటి ప్రాంతాల్లో మాత్రమే బీజేపీ ప్రభావం కనిపిస్తుందని జిల్లావారీ గణాంకాల్లో వెల్లడైంది. బీఆర్ఎస్ 65 స్థానాలతో మెజారిటీ సాధిస్తే, కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉంటుందన్నదని సర్వే స్పష్టంచేసింది. బీఆర్ఎస్ వర్గాలు కూడా 2028లో పార్టీ పునరాగమనం ఖాయమని ఇప్పటికే చెప్తున్నాయి. కేటీఆర్ 2028లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని గతంలో ప్రకటించారు.ఋఎజూఋఅస్త్రఅం ౘ

### కాంగ్రెస్ వైఫల్యమే కారణమా?

సర్వే విశ్లేషణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, పాలనపై ప్రజల్లో ఉన్న అసంతృప్తి బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారుతున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. జిల్లాలవారీగా వెల్లడించిన గణాంకాలను కలిపితే బీఆర్ఎస్ 65, కాంగ్రెస్ 42, బీజేపీ 6, ఎంఐఎం 6 స్థానాలు వస్తాయని తాజా సర్వే అంచనా వేసింది. ఇటీవల మరో ఒపీనియన్ పోల్‌లోనూ బీఆర్ఎస్ ముందంజలో ఉన్నట్టు 84 సీట్లు వస్తాయని అంచనా వేశారు. ములుగు, నారాయణపేట జిల్లాల్లో ఒక్కో నియోజకవర్గం మాత్రమే ఉండటంతో సర్వే నిర్వాహకులు వాటిని సమీప జిల్లాల్లో కలిపారు. రాష్ట్రంలో మొత్తం 33 జిల్లాలు ఉండగా, ఉత్తర తెలంగాణలో గులాబీ జోరు ఉండగా, దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ హవా గతంతో పోల్చితే తగ్గింది. బీజేపీ ప్రభావం గత ఎన్నికలతో పోలిస్తే తగ్గింది. ఎంఐఎం ఇతర రాష్ట్రాల్లో సైతం పోటీకి కాలుదువ్వుతున్నా సొంత ప్రాంతం హైదరాబాద్‌లో రోజురోజుకూ ప్రభావం తగ్గిపోతున్నది.

edited, Printed, Published and Owned by: Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136